


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్    ఎడిటర్ : గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంధ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.
గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు


సంపుటి : 05
సంచిక : 07
పుష్య పౌర్ణమి
జనవరి 28, 2020

## **నేపథ్యం**
## **ఎంత దయో దాసునిపై**

| శ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | http://saimastersevatrust.org/Speeches/GuruPoornima_BMatam_ServicetoOthers_AloneMatters.mp3 శ్రీ సార్ ఈ సత్సంగం లో స్వామి ఎవరికి (ఎప్పుడు మనకు) సహాయం చేస్తారు ? అని అడిగి “నీ చరణాల సేవకై అంకితమిచ్చితిని” అని పాడితే సరిపోదని “ఇతరుల కోసం ఏమి చేసావు?” అనే విచారణ రోజు ప్రశ్నకి సిద్ధం కమ్మని అడుగుతున్నారు. |
|---|---|



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి


ఏ వేదంబు బఠించె లూత భుజంగం బేశాస్త్రముల్సూచె దా
నే విద్యాభ్యసనంబొనర్చెఁ గరి చెంచేమంత్ర మూహించె బో
ధావిర్భావనిదానముల్ చదువులయ్యా! కావు! మీపాదసం
సేవాసక్తియె కాక జంతుతతికిన్ శ్రీ కాళహస్తీశ్వరా!



సద్గురు సుబ్బరామయ్య మహారాజ్ సమాధి



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాష్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ ధగ్గాస్వామి

**చదువరులకు విజ్ఞప్తి: ఆడియో వినుటకు అండర్లైన్ చేసి వున్న ఆ సెక్షన్ టైటిల్స్ లను క్లిక్ చేయండి.**

# సంపాదకీయం

## ధ్యానం - ధ్యేయం

### ఎంత దయో దాసుని పై

ధ్యానము ద్వారా ధ్యేయము సాధించే మార్గంలో కృతజ్ఞత-ధర్మనిరతి రెండు చక్రాలుగాను, కృతజ్ఞత-ధర్మనిరతి చక్రాలుగా కలిగిన బండితో మన ప్రయాణం సాధించే మార్గం “అనంతమైన పదసేవ”, “అనంతమైన సద్గురు / భగవత్ పదసేవ” అని ముందు సంచిక ల లో మనం వివరించుకున్నాము. ఈ “అనంత పదసేవ” భగవంతుడు మనకు అనుగ్రహించడాన్నే శ్రీ సార్ మరో సందర్భంలో, (స్వామి) మీ భక్తుల సేవను అనుగ్రహించుటకు “ఎంత దయో దాసునిపై” అని అంటారు. “నీ భక్తుల దాసుని కరుణించుము శ్రీ హరి” అన్న ఈ భావమే. ఈ భావంతో శ్రీ సార్ ఎలా జీవించారో కొన్ని సంఘటనలు, కొందరి భక్తుల అనుభవాలతో క్రిందటి శీర్షికలో స్మరించుకొన్నాము. **ఈ శీర్షికలో “ఎంత దయో దాసునిపై” అను భావంతో శ్రీ సార్ “అనంత పదసేవను” తనకు తటస్థించిన స్వామి భక్తులకు ఎలా చేస్తూ జీవించి తరించారో మరింతగా గుర్తిద్దాము.**


నిజానికి గురుకృప / పూర్వపుణ్యం వల్ల శ్రీ స్వామి సన్నిధికి చేరి శ్రీ సార్ వంటి మహాత్ముల సంగత్యం కల్గి, వారికి "దాసుల" మనుకొనే మన అందరికి శ్రీ సార్ కృప, విశేష సహాయం "**"ఎంతదయో దాసునిపై"** అన్న రీతి అనుభవము. కృతజ్ఞత-ధర్మనిరతి చక్రాలుగా కలిగిన బండితో "అనంతమైన పదసేవ" మార్గంలో మన ప్రయాణంలో అడుగు, అడుగున సద్గురుకృప అనుభవము అవుతూ ఉంటుంది. ఈ సద్గురుకృప వల్లనే ఎరుకతో "అనంత పదసేవ" చేయ గలుగుతాము. అట్టి కృప కుడా గురుసేవకు అంకితమైన శ్రీ సార్ వంటి భక్తులే, (వారి సేవలో భాగంగా) మనవంటి దాసులపై కురిపిస్తారు. "**ఎంత దయో దాసునిపై"** అనే ఈ సంచిక ద్వారా అట్టి శ్రీ సుబ్బరామయ్య సార్ ఆచరణ, వారు ప్రసాదించిన అనుభవములు స్మరించు కొందాము.

వేణుగోపాల్ గారు ఇలా చెబుతున్నారు. సార్ గొలగమూడి కి వచ్చిన తర్వాత ఎలా సేవ చేశారు అనేది పంచుకొంటున్నారు. అప్పట్లో (1990-1999) సార్ వాళ్ళ ఇల్లు పోలీస్ స్టేషన్ దగ్గర ఒక గుడిసె. గొలగముడికి వచ్చిన యాత్రికుల సౌకర్యార్థం తమ ఇంటిని (పంచి) సగం పైన ఇల్లు వచ్చిన యాత్రికులు వస్తువులు సామాన్లు పెట్టుకోటానికి

ఇచ్చేవారు. అంతేగాక అక్కడ యాత్రికులకు సౌకర్యార్థం బకెట్లు, మగ్గులు మొదలైనవి కొన్ని తీసుకువచ్చి ఉంచేవారు. వాటిని భక్తులు ఉపయోగించుకునేవారు. ఆ రోజులలో శనివారం నాడు స్వామి పల్లకి సేవలో ఒక్కో భక్తుడు ఒకసారి ప్రదక్షిణం అంటూ స్వామిని మందిరం చుట్టూ ఊరేగిస్తూ చేస్తారు. ఒక్కొక్క శనివారం వందకు పైగా భక్తులు పల్లకి సేవ చేయించుకుంటే ఆరోజు పల్లకీ సేవ పూర్తి అవడానికి అర్ధరాత్రి 12-12:30 అయ్యేది. కాబట్టి భక్తులు ఏ రాత్రి అయిన సార్ ఇంటికి రావచ్చు, వెళ్ళచ్చు.


భక్తుల సౌకర్యార్థం శ్రీ సుబ్బరామయ్య సార్ ఆఫీస్ రూమ్, స్టోర్ రూమ్ కట్టడంలో ముఖ్య పాత్ర వహించారు. సార్ గొలగమూడి స్వామి దర్శనానికి వచ్చిన భక్తులతో మాట్లాడుతూ వారికి జరిగిన అనుభవాలు చెప్పడము, స్వామి చేసిన దివ్య లీలలు సేకరణ చేసేవారు. ఈ సేకరణలో కొన్ని రాత్రులు, రాత్రులు గడిపేవారు. మొట్టమొదట అవధూత లీలలో ఒక భాగం వేస్తే, తర్వాత స్వామి యొక్క లీలలు సేకరణతో రెండో భాగం, మూడో భాగం కూడా ప్రచురణ చేసారు. తరువాత ఆ మూడు భాగాలను కలపి 'అవధూత లీల' గ్రంథాన్ని ముద్రించారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి


సార్ స్కూల్ కి వెళ్లడానికి ఉదయాన్నే గొలగమూడి నుండి నెల్లూరు వేదాయపాలెం దగ్గర వరకు (దాదాపు 11 కి.మీ.లు) సైకిల్లో వెళ్లేవారు. మరలా సాయంత్రం ఏడు గంటలకు పూజ కూడా చేసేవారు. అప్పటికే అలిసిపోయి ఉంటారు. కానీ కొంతమంది భక్తులు తమ కష్టసుఖాలను, సందేహాలను సార్ తో చెప్పుకోవటానికి వేచి ఉండేవారు. అందువలన పూజ అయిన తర్వాత సార్ వారితో మాట్లాడి వారి సందేహాలు తీర్చి, వారిని స్వామి మార్గంలో నడిపించేవారు.

[ఎడిటోరియల్ ఆడియో (పార్ట్ 2)]

మొట్టమొదట మందిరంలో సత్సంగం సార్ మొదలు పెట్టారు. కొన్నిరోజుల తర్వాత ఇలా చదువుతూ ఉంటే స్వామి మీదకన్నా సుబ్బరామయ్య సార్ మీదకు అటెన్షన్ వెళుతుందని మైక్ లో చదవటం ఆపించి వేశారు. సత్సంగంలో నిరంతరం భరద్వాజ మాస్టర్ గారి గురించి, వెంకయ్య స్వామి గురించి, సాయిబాబా గురించి చెబుతూ భక్తులను మంచి మార్గంలో నడిపించే వారు.


సార్ కాళ్ళు పట్టుక పోయే వరకు అంటే సుమారు 73 సంవత్సరాల వరకు పని చేస్తూనే ఉండేవారు. బ్రహ్మంగారిమఠం నిర్మాణం తర్వాత, సాయి మాస్టర్ నిలయం రెండవ భవంతి ఎందుకు సార్? అంటే వెంకయ్య స్వామి ఇచ్చాడు. మన పని కట్టేయటం. అది ఆయన ఎలా ఉపయోగించుకుంటే అలా ఉపయోగించుకుంటాడు అని చెప్పారు. అంతేకాకుండా అనాధ శరణాలయం కట్టడానికి కొన్ని సంవత్సరాల పాటు స్థలం కోసం ప్రయత్నించారు. అంత ప్రయతిన్చినా దొరకలేదు. కానీ ఏనాడు నిస్పృహ చెందకుండా అనాధ శరణాలయం కోసం తపించారు. తర్వాత వెంకయ్య స్వామి ఆశ్రమం వారితోనే మాట్లాడి, భోజనశాల వెనకాల వెనుక వైపు అనాధశరణాలయం కట్టించి స్వామి ఆశ్రమం వారికి ఇచ్చేశారు. గొలగమూడి లోనే ఉంటే ఎంతో మేలని చాలామందిని ప్రోత్సహించేవారు. ఎవరైనా గొలగమూడి కి వస్తే వారికి కావాల్సిన సదుపాయాలన్నీ చేసేవారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

**సాయిశివ డైరీ నుండి ఉటంకించిన ఈ క్రింది సార్ సంభాషణ, సాయిశివకు శ్రీ సార్ ప్రసాదించిన క్రింది అనుభవము మనకు శ్రీ సార్ భావాన్ని, "అనంత పద సేవ" లో శ్రీ సార్ స్థితిని తెలుపు తాయి.**

**"అనంత పదసేవ" గూర్చి శ్రీ సార్ వివరణ : 03-04-2006**

తపస్సు అంటే నిద్రాహారాలు జయించడం అన్నది కరెక్ట్ !

మాస్టారుచెప్పింది సర్వజీవులకు మేలుచేయడం, పైన చెప్పినది (నిద్రాహారాలు జయించడం) సాధించనిదే చేయలేము ! ఎవరికో రేకుల షెడ్డుకట్టడం, సైకిల్ తీసి ఇవ్వడం కాదు, మేలు చేయడం అంటే! సంకల్ప మాత్రంతో వారి వ్యాధులు, బాధలు తీర్చడం (జీవులకు సేవచేయటం). దానికి ముందు కాలము-మనస్సు ఇస్తుంటే వారే అన్నీ చేయిస్తారు.

శ్రీ సార్ సాయిశివకు ప్రసాదించిన ఈ క్రింది అనుభవం "**ఎంత దయో దాసుని పై**" అన్న వాక్యానికి, శ్రీ సార్ **"అనంత పదసేవ"** కు వివరణ.

22-09-2002

మొన్న వినాయక చవితికి మూడు రోజులు సెలవులు వచ్చినప్పుడు గొలగమూడి వెళ్లాను. వెళ్ళిన రోజు రాత్రి అమ్మగారు గ్యాస్ లేదు, మా ఇంట్లో

వంట చేసుకోమని చెప్పారు. నేను రోజు రాత్రి అన్నం తినట్లేదు అని అరటిపండు తింటున్నాను అని చెప్పాను. రేపు గ్యాస్ తేవచ్చు, లేకపోతే ఇక్కడ పెట్టుకోమని చెప్పారు. శ్రీ సుబ్బరామయ్య సార్ దగ్గు లోపల వినిపిస్తోంది. "సార్ ఆరోగ్యం బాగానే ఉందా?" అని అడిగాను. "కాళ్ళు నొప్పులు వస్తున్నాయి అందుకే పడుకున్నారు" అన్నారు అమ్మగారు.

మరుసటి రోజు ఉదయం 5 గంటలకు రూమ్ లోకి సాయిమాస్టర్ నిలయం నుండి రాగా అప్పటికే శ్రీ సార్ సిలిండర్ తెచ్చిపెట్టారు. సార్ "బాగున్నావా ? పాల్వంచ బాగుందా?" అన్నారు. "తర్వాత మాట్లాడదాం" అని వెళ్లారు. వెంటనే మరల వెనక్కి వచ్చి "గ్యాస్ సిలిండర్ కు అడాప్టర్ పెట్టుకోవడం వచ్చా?" అని అడిగారు. "వచ్చు" అన్నాను. "సరే" అని వెళ్ళిపోయారు.

మధ్యాహ్నం సార్ వచ్చి మాట్లాడతారు ఏమోనని గుడికి వెళ్ళకుండా ఇంట్లోనే కూర్చున్నాను. అక్కడ "గురుదేవులు భరద్వాజమాస్టారు" అన్న పుస్తకం చదువుతున్నాను. రెండు గంటలకు అన్నం తిని మళ్ళీ చదువుతున్నాను. రెండున్నర గంటలకు సార్ వచ్చారు. నేను కింద నేలమీద కూర్చుని చదువుతున్నాను. రూమ్ లోకి వస్తూనే అక్కడ చాప తీసి

నేల మీద పరిచారు. దానిమీద నేను కూర్చున్నాను. సార్ నేల మీద కూర్చున్నారు. కాళ్లు మాత్రం చాప అంచు మీద ఉండేటట్లు కూర్చున్నారు. వారు ప్రతి వ్యక్తిలోనూ స్వామిని చూస్తూ ఆ విధంగా చేస్తారు కాబోలు. రెండు చేతులతో తల పట్టుకుని బాధగా "స్వామి ఎందుకు పెడతాడో, అప్పుడప్పుడు. రాత్రి నిద్రలో కంట్లో ఏదో పడితే నలిపాను కాబోలు. తెల్లవారేసరికి వాచి కన్ను మూసుకుపోయింది" అన్నారు. చూస్తే కన్ను వాచి నీరు కారుతోంది. "ఏమీ లేదు వట్టి పుణ్యాన నిన్న వంగుతూ ఉంటే గోడ తలకు తగిలింది. ఇంత లావు తలపై వాచింది" అన్నారు. "కంటిపైన, తలపైన వాపు, కాళ్లు బాగా లాగుతున్నాయి. పొద్దస్తమానం పడుకో పడుకో అంటున్నాయి" అన్నారు. నేను వెంటనే లేచి, ఇంట్లోకి వెళ్లి అమ్మగారిని కొబ్బరి నూనె అడిగితెచ్చి, వెంటనే మూత తీసి కొంచెం చేతిలో వేసుకొని "సార్ కొంచెం కొబ్బరి నూనె రాసుకుంటే తగ్గిపోతుంది" అని వ్రాయబోయాను. కాళ్లు పైకి చాపి "కొబ్బరి నూనెకు తగ్గుతుందా ?" అని ఫాంట్ పైకి తీశారు. రెండు కాళ్ళకూ నేను మోకాళ్ళవరకు నూనె రాస్తున్నాను. అన్నయ్య ఆరోగ్యం గురించి, సంపత్ గురించి, నాన్న గారి

గురించి మాట్లాడారు. తరువాత పాదాలు, మడమలకు కూడా రాశాను. “అయ్యా ఇక చాల్లే అయ్యా, తగ్గిపోతుందిలే” అన్నారు.

గురుదేవులు భరద్వాజ మాస్టారు పుస్తకం చూసి “చదివావా ?” అన్నారు. సగం చదివాను అన్నాను. “అది ఎత్తుకుపో ! ఇంకా చాలా ఉన్నాయి” అన్నారు. ఇప్పుడు సెలవులా ? అని అడిగారు. ఈ మూడు రోజులు అని చెప్పాను. “అయితే రేపు మళ్ళా వెళ్ళాలి అన్నమాట” అన్నారు. “అవునన్నాను. “పగలు వెళ్తావా ? రాత్రి వెళ్తావా ? , రాత్రి అయితే 9 గంటలకు విజయవాడ కు ట్రైన్ ఉంది” అన్నారు. అయితే రాత్రికి వెళతాను సార్ అన్నాను. “విజయవాడ వెళ్ళచ్చు, కానీ మరి అక్కడి నుండి దమ్మపేట ఉందో లేదో, ఉండకపోతే అక్కడే ఉండాలి” అన్నారు. “దమ్మపేట వెళ్తావా లేక పాల్వంచ వెళ్తావా ?” అని అడిగారు. “దమ్మపేట వెళ్లి పాల్వంచ వెళ్తాను సార్” అని చెప్పాను. ఎంత దూరం, ఎలా వెళ్తావు ? మొదలగునవి అడిగారు.

మరో రోజు బ్రహ్మంగారి మఠానికి వెళ్లేటప్పుడు వెనక నుండి సైకిల్ మీద వచ్చి ఇంకా కొంచెం వెనకాల దిగి నడుచుకుంటూ వచ్చారు. నేను సార్ తో

నడవడం మొదలు పెట్టాను. వారు “రాత్రి అన్నం తిను” అని చెప్పారు. నేను ఏమీ అడక్కుండానే! “సెలవలప్పుడు అలా చేయవచ్చు” అన్నారు.

గొలగమూడి నుండి ఇంటికి వచ్చేసే ముందర “నేను చెప్పినది అది ఒక్కటి చేయవా, నాకోసం ? అన్నారు”. ఈ విధంగా సార్ ఎన్నిమార్లు నన్ను సరైన మార్గంలో కరుణతో ప్రేమపూర్వకంగా చెప్పి నడిపించారో ! లేకుంటే మిడిమిడి జ్ఞానంతో రెండూ చెడ్డ రేవడిగా మారి ఉండడం తథ్యం.

తిరిగి పాల్వంచ వచ్చిన రోజు రాత్రి గుడిలో పడుకున్నాను. (ఆ రోజులలో మేము ఉండే రూమ్ కు దగ్గరలో ఉన్న ఒక గుడి ఆవరణలో పడుకునే వాడిని.) మరి రోజు నిద్ర లేస్తూ ఉండగానే అక్కడ కన్స్ట్రక్షన్ మోడిఫికేషన్ చేయడానికి ఉన్న కర్రలలో ఒక కర్ర తలకు బలంగా తగలడంతో సరిగ్గా సార్లు చెప్పిన స్థలంలో తలపై నాకూ బొప్పి కట్టింది. రాత్రి కంట్లో ఆకర్ర నుండి ఇసుక పడిందేమో కంట్లో దురద, మంట మొదలే కన్ను వాచింది. ప్రయాణాలవల్లనో, మరేమో కానీ వేడి చేసినట్లయి కాళ్ళు విపరీతంగా నొప్పి రావడం మొదలైంది. లాగడం మొదలైంది. ఇవన్నీ సడన్ గా నిద్రలేస్తూనే మొదలయ్యి, కొద్ది గంటల తర్వాత తగ్గిపోయాయి. ఎప్పటిలా కాలేజీకి

వెళ్లడం జరిగింది. అంటే సరిగ్గా సార్ కు కన్నువాచడం, తలకి బొప్పి కట్టడం, కాళ్ళు లాగడం, మరలా, మరలా "ఉత్తిపుణ్యాన స్వామి ఎందుకు స్వామి ఎందుకు పెట్టారో" అని చెప్పినది గుర్తుకొచ్చి సరిగ్గా ఆ సీక్వెన్స్ తో సహా నాకు ఆ బాధలు వచ్చి వెంటనే తగ్గడం, నా బాధను, కర్మను "శ్రీ సార్ తీసుకొని అనుభవించడం వల్లనే" అనేది రూఢీ అయింది. శ్రీ సార్ అవ్యాజ కరుణ, ప్రేమ మరొక సారి తెలియజేయడమే కాక, ఆయన సర్వసమర్ధత్వాన్ని, త్రికాలజ్ఞత్వాన్ని తెలియపరిచారు. అయినా "మరుపే-మరణమై" జీవిస్తున్న నేను ఆయనకు ఎంత బాధ కలిగిస్తున్నానో కదా !

**ఓం శ్రీ సాయిరాం**

**సాయి శివ డైరీ నుండి సార్ సన్నిధి**

**అనంత పద సేవలో నిలవ వలసిన భావము :**

**ఎటువంటి భావాలు (ఇతరులపై ద్వేషం, ఈమె పై రాగం) పెట్టుకోకుండా బాబా చెప్పిన వాక్యాలు గుర్తుంచుకోవాలి అన్నారు.**

జయమ్మ గారు, జయచంద్రారెడ్డి గారు దర్గా స్వామి కళ్యాణమండపం కట్టించాలని అందరివద్ద సంతకాలు చేయించారు, చేశారు. వారు కలెక్టర్ కు ఇచ్చి వచ్చామని చెప్పారు. సార్ వారితో "అమ్మా! దర్గాస్వామితో

చెప్పండి. వృద్ధాశ్రమం కట్టించమని. ఈ కళ్యాణ మండపం ఎందుకు? ఉన్నవాళ్లు వచ్చి పెళ్లి చేసుకుపోతారు. ఎవరికీ పనికిరాదు. ఇక్కడ తలదాచుకుని నీడ లేక వృద్ధులకు ఇబ్బందిగా ఉంది. (బ్రతికి ఉండగానే చాపలు చుట్టి కోనేరు కట్టమీద పెట్టారు. ఒక ఆమె వచ్చి నాతో చెప్పగా పోయి, చాప విప్పి చూస్తే ప్రాణం ఉంది. అట్లాంటి ఘోరాలు జరక్కుండా) తలదాచుకొను నీడుంటే అందులో పడి ఉంటారు అని చెప్పారు. జయచంద్రారెడ్డి గారు 'సార్! మీరే వ్రాసివ్వండి. స్వామికి మేము తీసుకుపోయి ఇస్తాము. మేము చెప్పే ధైర్యం లేదు' అన్నారు. సార్ ఏమీ మాట్లాడలేదు.

ఒకరోజు మధ్యాహ్నం ఎండలో లక్ష్మీనారాయణ గారి స్థలం రిజిస్ట్రేషన్ చేయించడం విషయమై ఒక ఆయన కోసం ఎంతో సేపు చాలా చోట్ల తిరిగారు. చివరకు ఆంజనేయస్వామి గుడి వద్ద వెతికి పట్టుకున్నారు. ఆయన ఏదో చెప్పారు. పని కాలేదనుకుంటూ వచ్చేటప్పటికి సార్ కి ఓపిక అయిపోయింది. నిజానికి అలా అంత సేపు ఆయన కోసం తిరగాల్సిన అవసరం ఏముంది?

24-11-2004

"పరోపకారార్థం ఇదం శరీరం" : శ్రీ దర్గా స్వామి, శ్రీ సుబ్బరామయ్య సార్ ను చూపిస్తూ సార్ గురించి అన్నమాట.

పోయిన వారం వెళ్ళినప్పుడు ఆదివారం రాత్రి ఏడు గంటల తర్వాత సార్ ఇంటి ఆవరణలో కూర్చుని మాట్లాడుతున్నారు. వేణుగోపాల్ గారు కూడా కూర్చుని ఉన్నారు. సార్ మాట్లాడుతూ మధ్యలో గొలగమూడిలో కాలువలో దిగడానికి మెట్లు కట్టించాలని ఉందని, గవర్నమెంట్ పర్మిషన్ తీసుకోవాలని చెప్పారు. అందరూ దిగటానికి వీలుగా, సేఫ్ గా మెట్లు కట్టించాలని ఉందని చెప్పారు. అలాగే అనాధాశ్రమం గూర్చి ఎప్పుడు చేస్తాడో స్వామి అని మాట్లాడారు. దాని స్థలం విషయం గురించి మాట్లాడారు. అసలు అక్కడెక్కడో మెట్లు అందరికీ వీలుగా ఉంటుందని కట్టాలని సార్ కి ఎలా ఆలోచన కలిగింది?


**బ్రహ్మంగారి మఠం :** బ్రహ్మంగారి మఠం కట్టించడం, దారిలో వీధి పంపు కారుతూ రోడ్డుకడ్డంగా నీళ్లు రొచ్చూరొచ్చుగా పారుతుంటే సార్ అక్కడ ఇసుక వేసి కట్ట వేయాలని చేయటం.

ఒకరోజు బ్రహ్మంగారి మఠంలో సత్సంగంలో సేవ చేయటం గురించి చెబుతూ, ఆ రోజు ఒక మున్సిపాలిటీ ట్రాక్టర్ చెత్తంతా వేసుకు వెళుతుంది.

అందులో నుండి కర్ర తుమ్మ ముళ్ళు దాని కుదుపులకు రోడ్డు మీద పడుతున్నాయి. రోడ్డు టర్నింగ్ లో చాలా ముళ్ళు పడ్డాయి. అందరూ వాటిని చూసి ఎగిరి దాటుకుపోతారే గాని ఒక్కరు కూడా తీయలేదు. నేను తీసి అవతల పారేశాను, అవి ఎవరికి గుచ్చుకున్నా ఆయనకే (స్వామికే) బాధ గదా అని స్మరించి. ఆ సేవ చేయడానికి (ఇంకే చేయలేకపోయినా), స్వామి సేవగా భావించి అవి తీసి పడేయడానికి ఒళ్ళు బద్ధకం.


బ్రహ్మంగారి మఠం దగ్గర అ బావి వేసవికాలంలో ఎండిపోతుంది. చుట్టుపక్కల ఎన్నో కిలోమీటర్ల నుండి అందరూ ఆ బావిలో నీటితోనే గడుపుతుంటారు. ఎంతో దూరం నుండి వచ్చి ఎండలో అప్పటి దాకా కూర్చుని వేచి ఉంటే ఇంతలో ఎవరో వచ్చి తోడుకు పోతుంటారు. అలా అందరికీ ఇబ్బందిగా ఉంటుందని సార్ బ్రహ్మంగారి మఠం లోని బోర్ వేయించాలని సంకల్పించి దానికి తగ్గ ఏర్పాట్లు చేయిస్తూ, నీరు బాగా పడాలని సంకల్పంతో రోజూ పది నిమిషములు సత్సంగం ప్రారంభించే ముందు స్వామికి నివేదన చేయించగా నీరు బాగా పడ్డాయి.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

# భక్తుల అనుభవాలు

ఓం శ్రీ సాయిరాం

శ్రీ సార్ తో భక్తుల అనుభవాలు (ఎంత దయో దాసులపై ఆచరణాత్మక వివరణ )

వెంకటేశ్వరరావు పెళ్లయిన తరవాత గొలగమూడి కి సార్ దర్శనానికి వెళ్లినప్పుడు అమ్మగారు వెంకటేశ్వరరావు అతని భార్య కు వస్త్రాలు పెట్టారు. తర్వాత వెంకటేశ్వరరావు తిరుమల దర్శనానికి వెళ్లారు. అక్కడ దర్శనం అయిపోయింది. ముందుకు జరుగుతున్నప్పుడు ఒక పంతులుగారు వారిని స్వామివారి దర్శనం చేసుకుని దాదాపు పది నిమిషాల సేపు వెంకటేశ్వర స్వామి దర్శనం అయ్యేటట్లు చేశారు. ఇదంతా సార్ కృప అని వెంకటేశ్వరరావు అనుకుంటారు.

కొన్ని కారణాల వలన సార్ తో పని చేసిన ఉపాధ్యాయులు శేషగిరి రావు గారు హైదరాబాదులో ఒంటరిగా ఉండేవారు. ఆయన సార్ కి లెటర్లు వ్రాయటం, తిరిగి ఆయనకి సార్ లెటర్లు వ్రాయటం చేసేవారు. వెంకటేశ్వరరావుకు సార్ వ్రాసిన లెటర్ లో ఆయనకి దగ్గరకి వెళ్ళి కావలసిన సదుపాయాలు చూడమని అని చెప్పేవారు. ఆయన ఆరోగ్యం

బాగోలేనప్పుడు సార్ ఆయనను గొలగమూడి కి తెప్పించుకున్నారు. ఆయనకి వంట కూడా చేసి పెట్టేవారు. ఏ ఏ పదార్థం చేయాలన్నా కొలత ప్రకారం ఆయనకు చేయాలి. సార్ ఎంతో ఓర్పుతో అలానే చేసేవారు. ఆ సేవలో అమ్మగారు (సార్ ధర్మ పత్ని) కూడా తమ వంతు సేవ చేసేవారు. ఉదాహరణకు  మజ్జిగ చేయాలి, అంటే పెరుగులో కొలత ప్రకారం నీరు పోసి  పది నిమిషాలు అంటే పది నిమిషాలు చిలకాలి. ఉప్మా చేస్తే ఎన్ని గ్రాములు రవ్వ వెయ్యాలి, ఎన్ని గ్రాములు నూనె వేయాలి, ఎన్ని గ్రాములు ఉప్పు వేయాలి అనేది కొలత ప్రకారం ఆయన చెబితే, శ్రీ సార్ అలానే చేసేవారు. అంటే ఆయన్ని కూడా స్వామి వారనే భావన చేసి, తనకు అట్టి అభిప్రాయాలూ లేకున్నా, ఎంతో ఓరిమి తో సేవ చేసేవారు.

శేషుకృష్ణ  ఇలా చెబుతున్నాడు. ఒకసారి గొలగమూడి లో ఉన్నప్పుడు మధ్యాహ్నం భోజనం చేసేసి రెండున్నర మూడు గంటలకు, సార్ ఏం చేస్తున్నారా అనే ఆలోచనతో సార్ వాళ్ళ ఇంటికి వెళ్లి తలుపు గుండా తొంగి చూస్తే అమ్మగారు కూర్చొని ఉన్నారు. మరలా కొంచెం సేపు ఆగి తలుపు నుండి తొంగి చూస్తే అమ్మగారు అక్కడే కూర్చున్నారు. శేషు

సాయిమాస్టర్ నిలయం లోనికి వెళ్లాడు. సార్ వెంటనే సాయిమాస్టర్ నిలయం ముఖ ద్వారం గుండా లోపలికి వచ్చి “ఏమైనా కావాలా” అని శేషును ఎంతో ప్రేమపూర్వకంగా అడిగారు. శేషు “మీరేం చేస్తున్నారో చూద్దామని సార్” అని చెప్పాడు. సుబ్బరామయ్య సార్ అది విని వెళ్లిపోయారు. ముఖ్యంగా ఈ సన్నివేశంలో అంత వయస్సులో కూడా ఏమి కావాలి అని ఓరిమిగా అడుగుతున్నందుకు ఆయన ప్రేమకు శేషు చాలా ముగ్ధుడయ్యాడు.

గొలగమూడి లో ఉన్నప్పటి సన్నివేశం రామకృష్ణ చెప్పాడు.

శేషు కృష్ణ ఒకసారి పెళ్లి సంబంధాల కి వెళుతూ గొలగమూడి లో ఉన్న తన తమ్ముడు రామకృష్ణను స్వామి ధునిలో కొబ్బరికాయ సమర్పించమని చెప్పాడు. ఈ విషయం రామకృష్ణ సుబ్బరామయ్య సార్ తో చెప్పాడు. సార్ వెంబడే కొబ్బరికాయ తెప్పించి మందిరానికి వెళ్ళి, ప్రదక్షిణలు చేసి కొబ్బరికాయను ధునిలో సమర్పించారు. అంటే సార్ ఎవరికైనా స్వామి సేవ అనే భావంతో అన్యధా భావించక చేస్తారు.

సాయి సుబ్రహ్మణ్యం ఇలా చెబుతున్నాడు (శ్రీ సార్ కృపతో కల్గిన మహాత్ముల స్వప్న దర్శనాలు, ఆశీస్సులు - తోడుండి నడిపించుట):


ఒక రోజు రాత్రి శ్రీ సార్ స్వప్న దర్శనమిచ్చి చాలా రోజులు అయింది అనిపించింది. శ్రీ సార్ ఒకసారి దర్శనమిస్తే బాగుండును అని కూడా అనుకొని పడుకోవడం జరిగింది. ఆ రోజు రాత్రి నేను గొలగమూడి శ్రీ సార్ వాళ్ళ ఇంటికి వెళ్ళాను. సార్ కూర్చుని ఉన్నారు. శ్రీ సార్ కు నమస్కరించి కూర్చోగా శ్రీ సార్ ప్రేమతో కొంతసేపు మాట్లాడుతూ వారి సాంగత్యం ప్రసాదించారు. అలా స్మరించిన వెంటనే వారి స్వప్న దర్శనం ప్రసాదించిన స్మృతిమాత్ర ప్రసన్నులు, నిత్య సత్యులు, అనంత కృపానిధి శ్రీ సార్.


అక్టోబర్ 20, 2020 విజయదశమి పండుగ రోజులు. ఒక రాత్రి స్వప్నంలో నేను, ప్రసాద్ ఒక చోట (తిరుచానూరు ప్రదేశం అనుకుంటా) వీధిలో నడుస్తున్నాము. అచట పెద్ద అమ్మవారి ఆలయ ద్వారం కనబడింది, మూసివేయబడి ఉంది అనుకునేంతలో ఎవరో లోపల నుండి తలుపు తెరిచారు. లోపల గర్భ గుడి ద్వారం మూసి ఉంది. బయట నుండే దండం పెట్టుకుందామని అచట నుండి దండం పెట్టుకుంటే లోపల ద్వారంలో అమ్మవారి దర్శనం అయింది. క్షణాల్లో అమ్మవారి రూపం మారి శ్రీ సార్ గా

అచ్చట దర్శనమిచ్చారు. అలా శ్రీ సార్ సకల దేవతా స్వరూపముగా దర్శనమిచ్చి ఆశీస్సులు అందిస్తున్నారు.

అక్టోబర్ 30 పూర్ణిమ ముందు రోజు రాత్రి శ్రీ సార్ స్వామి సమాధి మందిరంలో శివ తో శ్రీ స్వామివారికి అభిషేకం చేస్తున్నారు. నేను ఇంకా స్నానం చేయకపోవటంతో బయట నుండి చూస్తున్నాను. అంతలో సంపత్ నన్ను పిలిచాడు. సంపత్ శ్రీ సార్ ను ఏదో సందేశం కోరుతూ లెటర్ వ్రాసాడని దాని గూర్చి చెబుతున్నాడు. తర్వాత నేను మరలా సమాధి మందిరం లోకి వెళ్ళేటప్పటికి అభిషేకం పూర్తి అయ్యింది. శ్రీ సార్ బయట కొంత సేపు కూర్చుని వారి సన్నిధి ప్రసాదించారు. ఇది జరిగిన మాసం e-magzine కి శివ ఎడిటోరియల్ వ్రాయటం శ్రీ సార్ దగ్గర ఉండి చేయించినట్లు అది స్వామి వారి సమాధి అభిషేకంతో సమానం అని తెలుపుతున్నారు అనిపించింది. శ్రీ సార్ దగ్గర ఉండి పనులు చేయిస్తున్నారు అనేది స్పష్టముగా ఈ అనుభవంతో తెలుపుతున్నారు.

కిడ్స్ (చిన్నపిల్లల) సత్సంగంలో శ్రీ భరద్వాజ మాస్టర్ చిన్న పుస్తకాలు చదువుతున్న రోజులవి. ఒక రాత్రి స్వప్నంలో నేను పూజ చేసుకుంటుండగా శ్రీ మాస్టారు తెల్ల పంచ కట్టుతో వచ్చారు. శ్రీ మాస్టారికి నమస్కరించగా ఆశీస్సులు ఇచ్చారు. ఇలా కిడ్స్ సత్సంగం లో మాస్టారి పుస్తకం






చదువుకుంటూ ఉంటే, ప్రార్ధన లేకుండానే సత్సంగానికి వారి ఆశీస్సులు ప్రసాదించారు. సర్వజ్ఞులు, నిత్య సత్యులు శ్రీ మాస్టారు.


అలానే కిడ్స్ సత్సంగంలో వెంకయ్య స్వామి వారి పుస్తకం అయ్యాక శ్రీ దర్గా స్వామి వారి పుస్తకం చదువుకుందామని అనుకున్నాము. సరిగ్గా సమయానికి (ముందురోజు రాత్రి) శ్రీ దర్గాస్వామివారు ఆశీస్సులు అందించిన విధానం ఇలా ఉంది: నేను, ప్రసాదు ఒకచోట ఉన్నాము. రాత్రి కావస్తోంది. శ్రీ దర్గాస్వామివారు అక్కడికి ఒంటరిగా వచ్చారు. స్వామికి నమస్కరించి మాట్లాడుతుండగా ప్రసాదు ఆ పక్క ఇంటికి వెళ్లి ఒక మంచం తీసుకువచ్చి వేసాడు. స్వామి ఆసీనులయ్యారు. కొందరు భక్తులు వచ్చారు. నేను అన్నం మొదలగునవి సమకూర్చుటకు వెళ్ళటం జరిగింది. వస్తుంటే శ్రీ దర్గాస్వామి వారు దారిలో మరలా ఎదురొచ్చారు. స్వామివారికి పాద నమస్కారం చేసుకోలేదే! (ఛాన్స్ పోయింది) అనుకుంటూనే స్వామికి వారిచ్చిన స్వప్న దర్శనం గురించి చెబుతున్నాను. స్వామివారు ఆశీస్సులు ఉన్నాయి అన్నారు. ఈరీతి దర్గా స్వామి వారి పుస్తక పఠనానికి వారి ఆశీస్సులు ప్రసాదించారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి



19-11-05న లక్ష్మక్క గారికి, సాయికి: శ్రీ సార్ అనంత పద సేవ

గొలగమూడి,

19-11-2005

Dear Sai ! పూజ్య లక్ష్మక్కగారు!

మీ లెటర్ చేరింది. అమ్మా ఆ మహనీయుని మాట జవదాటకుండా ఆచరించే ప్రయత్నం చేశాక ఇక భయానికి తావులేదు. ఆయన మనతో ఉన్నాడు. గొలగమూడిలో మాత్రమే కాదు అనేది గట్టిగా నమ్మండి. ఏది నిజం? మరలా మరలా చదవండి. ఢిల్లీ, అమెరికా, కాశీ దగ్గర రైల్లో చేసిన ప్రార్థనలు మన్నిస్తూ ఉన్నాడంటే వారు ఎక్కడున్నట్లు? అరవిందమ్మగారిని రైలు ప్రమాదం నుండి తప్పించారంటే, ఆ ఒక్క అనుభవం చాలు. మనల్ని ఉద్ధరించేందుకు. సాయి ఒక పరీక్ష తప్పినా ఆ ప్రొఫెసర్ వచ్చి Admit him అన్నారంటే ఆయన కృప తెలుస్తుంది. మనం ఇంకా భయపడడం అర్థరహితము. నిర్మలంగా పారాయణ, నామస్మరణతో ధాన్యం ఏరి అగ్నిగుండానికి సమర్పించడం, ఎంతో సంతోషంగా చేస్తుంటే ఆ మహనీయుడు మన ప్రవర్తనకు ఎంతో సంతోషిస్తాడు కదా. **ఆయనకు నేనేమీ చేయను. అందరికీ లెటర్లు వ్రాయడం, పుస్తకాలు పంపడం, కొత్త**

**పుస్తకాలు తయారుచేయడం. నాకు ఇబ్బందులు రావా? అంటే వస్తుంటాయి. వాటిని లెక్కచేయను. సర్వసమర్ధుడయిన ఆయన ఉండగా ఇంక భయమెందుకు. చక్కగా తినడం, బలం తెచ్చుకుని ఆయన సేవ చేయడం.** తినకుంటే ఆయన సేవ చేయలేము.

శ్రీస్వామివారి ఆశీస్సులతో

పెసల సుబ్బరామయ్య

********* సద్గురు దేవా శరణం శరణం *********

14-08-2001 న సాయి కి : గురు సేవ గా జీవితాన్ని సాగిపోయే మార్గం

గొలగమూడి

14-08-2001

చిరంజీవి సాయికి శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా వుండాలని ప్రార్ధిస్తూ P.S.R. వ్రాయడం. నీ లెటరు చేరింది. మనలో ఏ భావాలు వచ్చినా కార్యరూపం ధరించేది శ్రీ సాయి తీర్మానమే. గనుక నీ హృదయ పూర్వకమైన సేవా భావాన్ని, అది కూడా శ్రీ సాయి సేవగా చేసే భాగ్యాన్ని కల్గించమని ప్రార్ధించు సరిపోతుంది.

నీవు వివరించిన వివరాలన్నీ నాకేదీ తెలియదు. సర్వం చేయించేది, మనలను నడిపించేది ఆ సద్గురుమూర్తే. నీ ఇష్టమే నెరవేరునట్లు చేయి ప్రభూ అని హృదయపూర్వకంగా నమస్కరించుకో చాలు. మానసికమైన

strain లేకుండా జీవితాన్ని happy గా సాగి పోయేటట్లు నడుచుకో. మేమంతా క్షేమము. నీవు క్షేమమని తలుస్తాను.

శ్రీ స్వామి వారి కృప సదా నీకుండాలని ప్రార్థిస్తూ

మీ

పెసల సుబ్బరామయ్య

--------- సద్గురు దేవా శరణం శరణం ---------

26-07-2000 న లక్ష్మక్క గారికి : మన (అనంత పద) సేవను శ్రీ స్వామి వారు అంగీకరించాలి అంటే తీసుకోవలసిన జాగ్రత్తలు

గొలగమూడి

26-07-2000

పూజ్య గురుబంధువు లక్ష్మక్క గారికి పె. సుబ్బరామయ్య నమస్కారములు. నిన్న "నీ ఆలోచనలన్నీ నీ అహంకారమే" అన్నారు. ఈ రోజు మరొక మహామంత్రం బోధించారు. "నీవు మనుషుల్లోకి పోయి వచ్చావు, నీవు పోసే జావ (సేవ) వద్దుపో" అంటున్నారు.

మనుషుల్లోకి పోవడమంటే - ఎవరిని గురించి, ఏ ఆలోచన వచ్చినా (మంచిగానీ, చెడుగానీ) నేను మనుషుల్లోకి పోయినట్లే గదా.

నా సేవ శ్రీ స్వామి వారు అంగీకరించాలంటే నేను ఈ పాడు మనసును ఎంత జాగ్రత్తగా వళ్ళు దగ్గర పెట్టుకొని పరిశుభ్రంగా ఉంచుకోవాలో గదా అని భయమేస్తుంది. నా మనసును పరిశుద్ధంగా ఉండేటట్లు ఉంచుకునేటట్లు నాకు సహాయము చేయమని ఆ మహనీయుని పాదపద్మముల కడ కన్నీటితో పార్థిస్తున్నాను.

పూజ్యశ్రీ మాష్టారుగారు నీవు అనుక్షణము "మృత్యువుకు దగ్గరవుతున్నావు. మృత్యువు నిన్ను అనుక్షణమూ మింగుతుంది... కప్పను పాము మింగినట్లు. ఏ క్షణాన మింగుడు పూర్తవుతుందో తెలియదు. జాగ్రత్తగా ఇచ్చిన సదవకాశం సద్వినియోగ పరచుకో, లేకుంటే బూడిదై రాలిపోతావు." అని ఆదేశిస్తున్నారు. వారి అమృతమయమైన సలహాలు నిరంతరం ఈ మట్టిబుర్రకు గుర్తుండేటట్లు చేయమని వారిని కన్నీటితో ప్రార్థిస్తున్నాను. ఇలాంటి మాటలు మీలాంటి వారితో చెప్పుకుంటే నాకు ఉపశాంతి, ఆనందంగా ఉంటుంది.

నమస్తే

పె.సుబ్బరామయ్య.

--------- సద్గురు దేవా శరణం శరణం ---------

2000 సంవత్సరంన రాఘవులు గారికి : అనంత పదసేవలో తీసుకోవలసిన జాగ్రత్తల గూర్చి సార్ లెటర్ నుండి

గొలగమూడి

పూజ్య గురు బంధువులు రాఘవులు గారికి:

శ్రీ స్వామి వారు కావాలని, వారి మాట వినడం లేదని, ఆచరించడం లేదని విపరీతంగా ఆయాసం పెట్టారు. చిత్రంగా ఎన్నడూ ఎరుగని విధంగా నా తప్పులన్నీ తెలిపారు. అది మొదలు అంతకు ముందుకంటే 50% అధికంగా మనస్సు యొక్క చంచలత్వం అరికట్టారు. నాకు లేని ఈ అంశములు తిరిగి తెల్పడమే కాక ఆచరింప చేస్తున్నారు.

కఠోరమైన నియమపాలన ఉండాలట. ఎలాగంటే మూడు రోజులు గంజి త్రాగలేదట శ్రీ స్వామి వారు ఒకప్పుడు. ఎందుకో రైలు ప్రయాణంలో తాటి ఆకు దొన్నె (రేక) తమతోటి తీసుకుపోలేదట సేవకులు. ఆ తాటి ఆకు రేక లేదని గంజే త్రాగలేదట. తాటిఆకు రేకలో త్రాగడం వారి నియమం. ఆ నియమాన్ని ఉల్లఘించ ఇష్టపడలేదు. ప్రాణం పోయినా నియమోల్లంఘనకు ఇష్టపడలేదు, శ్రీ స్వామివారు. అలా ఉండమంటారు నన్ను (మనలను). నేను అవసరాన్ని బట్టి నియమాలు మార్చే వాణ్ణి.

వారి కఠోర వైరాగ్యం చూడనిదే అర్థం కాదు. ఎంతని విపులంగా వ్రాయగలము. లడ్డు పెట్టినా ఆకలికి తింటారు. కానీ దానిలో పచ్చి మిరప్పొడి అద్దుకొని దాని రుచి చంపి తినేవారు. విలువైన జిప్ బ్యాగ్ ను మంట పాలు చేశారు. పాత గుడ్డలు వాడే శ్రీ స్వామి, కొత్త దుప్పటి సేవకులు తీసుకుంటే, జానెడు జానెడు పేలికలుగా చింపించి అందరికీ పంచారు. అదీ వైరాగ్యము. నేను భక్తుల సేవ అనే ముసుగులో బిల్డింగులు కట్టడం, అందుకు గాను ఆలోచనలు పెంచడం. ఇది మానమని గట్టిగా బోధించారు.

నమస్తే

పెసల సుబ్బరామయ్య

--------- సద్గురు దేవా శరణం శరణం ---------

**పని పరమాత్మ సేవ :**

ఋణానుబంధాలు తీరకుండా ముందుకు పోవాలని వాంఛించడం అధర్మం కదా? ఋణానుబంధాలు తీర్చుకుంటూ సంపూర్ణ శరణాగతితో ముందుకు సాగాలి. ఏ మాత్రం తీరిక చిక్కినా అంతర్ మౌనంలో శ్రీ సాయి నిజతత్వంలో ఏకత్వం పొందాలి. అలాకాక పని చేస్తుంటే ప్రతి పనినీ ఆయన

సేవగా భావించి చేసే బుద్ధికుశలత కలగాలి. ఏ పని చేసినా అన్నం కొరకే గదా, ఆకలి పరమాత్మ గనుక అన్నం కొరకు పని చేయడమంటే ఆ పని పరమాత్మ సేవ అన్నమాట దానిని ఎంతో నిర్దిష్టంగా హృదయపూర్వకంగా చేయగలగాలి. శ్రీ స్వామి వారంటారు. "అయ్యా! ఈయన మనుషుల్లోకి పోయి వచ్చాడు. ఈయన వద్దు ఆయనకు బదులు నీవు పోయి జావ" అనేవారు. ఇది గుర్తు పెట్టుకుంటే చాలు. మన పని సంపూర్ణమయిందన్న మాటే.

నమస్కారములతో

మీ పె.సుబ్బరామయ్య

--------- సద్గురు దేవా శరణం శరణం ---------


ఒకసారి రాజగోపాల్ గారింట్లో ఒకపని మీద ఒక బేలుదారు సార్ ఎన్నిసార్లు అతని ఇంటికి వెళ్లి పిలిచినా రావట్లేదు. ఒకసారి అతను తరువాత రోజు పెళ్లి ఉంది మధ్యాహ్నం నుండి వస్తానని చెప్పాడు. సార్ ఆరోజు మధ్యాహ్నం అతనిని తీసుకు రావటానికి ఆ పెళ్లి జరిగే స్థలం ముందర ఆ బేలుదారు వస్తే తీసుకువెళ్లదలచి నిరీక్షిస్తూ కూర్చున్నారు. కొన్ని గంటల తరువాత ఆ బేలుదారును తీసుకు వచ్చి పని చేయించారు.

సార్ మంచి కార్యక్రమం చేయించటానికిఎంత శ్రమ పడతారు అనే దానికి ఏ హద్దులు లేవు. ఆ పనిలో తమ పరువు పోతుందేమోననే ఆలోచన కూడా ఉండదు. దానిని ఖాతరు కూడా చేయరు.

**సార్ శ్రమతో సేవ  చిత్రమాలిక**





శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి















## శ్రమతో సేవ - సేవతో కైవల్యం

శ్రమ చేస్తేనే కానీ సేవ కాదన్నమాట. గనుక నేను శ్రమించటం - నా ధ్యేయంగా పుస్తకాలు వ్రాయటం, విక్రయం, సత్సంగం చేయాలి. అలా చేస్తేనే కైవల్యం పొందుటకు అర్హులమై ఉంటాము. శ్రమ చేయించేది ఆయనే అయినా శ్రమ చేసే readi. ess మన దగ్గర వుండాలి. సోమరితనం మన ప్రధమ శత్రువు అంటారు మాస్టర్ గారు. అది దరి చేరకుండా మన శరీరాన్ని కంట్రోల్ లో పెట్టుకోవాలి

- సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్